సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం ఆగస్ట్ 29 2025
suryachitramagazine@gmail.com

Happy Birthday



# అలా 'శివా'...
# ఇలా 'అన్నమయ్య'

**'గొప్ప ఇంటి కుర్రవాణ్ని.. అక్కినేని అంతటోణ్ని..' అనుకుని ఆయన కమర్షియల్ చిత్రాలకే పరిమితం కాలేదు. ప్రయోగాలతో పరాజయాలు ఎదురైనా కుంగిపోలేదు. బలాబలాలు బేరీజు వేసుకుని తనను తాను కొత్తగా మలుచుకుంటూ వచ్చారు. ఎన్నో వైవిధ్య పాత్రలకు జీవం పోశారు. ఆయనే 'కింగ్' నాగార్జున. వృత్తిపరంగా ఆయన క్రియేట్ చేసిన ట్రెండ్.. వ్యక్తిగతంగా నాగార్జునను మార్చిన సినిమా సంగతులు నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా మీ కోసం..**



# అలా 'శివా'... ఇలా 'అన్నమయ్య'

**టాలీవుడ్ దిశను మార్చిన శివ..**

కెరీర్ తొలినాళ్లలో ఆయన చేసిన సాహసమే 'శివ'. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన ఈ సినిమా అటు నాగ్ కెరీర్‌ను, ఇటు టాలీవుడ్ దిశను పూర్తిగా మార్చేసింది. ఆ సినిమాలో సైకిల్ చైనుతోపాటు.. 'హీరో అంటే ఇంతే.. ఇలాగే ఉండాలి' అనే చట్రాన్నీ తెంపేశారు! 1989లో విడుదలైన ఆ చిత్రం అప్పటి ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచింది. టేకింగ్ పరంగా ఓ ట్రెండ్ సెట్ చేసింది. అప్పటివరకూ వచ్చిన కమర్షియల్ చిత్రాల్లో ఉన్న హీరోయిజం, భారీ డైలాగులు లాంటివి లేకపోయినా.. టెక్నికల్‌గా ప్రయోగమైనా.. ఎవరి దగ్గరా అసిస్టెంట్‌గా కూడా పనిచేయని దర్శకుడికి ఛాన్స్ ఇచ్చారంటే నాగ్ అభిరుచి ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. బాక్సాఫీసు వద్ద వసూళ్ల వర్షం కురిపించిన ఈ సినిమా మూడు 'నంది' అవార్డులు (బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ ఫస్ట్ ఫిల్మ్ ఆఫ్ ఏ డైరెక్టర్, బెస్ట్ డైలాగ్ రైటర్), ఓ ఫిల్మ్ ఫేర్ అవార్డు (బెస్ట్ ఫిల్మ్ తెలుగు) దక్కించుకుంది.

**'అన్నమయ్యే' అనిపించేంతగా..**

'శివ' తర్వాత నాగ్ ఇమేజ్ పూర్తిగా మారిపోయింది. హిట్ వచ్చింది కదా అని అదే పంథాలో వెళ్తే ఆయన నాగార్జున ఎందుకవుతారు? 'గోవిందా గోవిందా'లాంటి సూపర్ నేచురల్ హెయిస్ట్ ఫిల్మ్, 'నిన్నే పెళ్లాడతా' వంటి ఫ్యామిలీ డ్రామా, 'హలో బ్రదర్'లాంటి యాక్షన్ ఎంటర్‌టైనర్‌లతో అలరించిన ఆయన.. 'అన్నమయ్య'తో మరో కొత్త కోణాన్ని పరిచయం చేశారు. మాస్ ఆడియన్స్‌లో క్రేజ్ ఉన్న అగ్ర నటుడు ఆధ్యాత్మిక సినిమా చేయడమంటే మామూలు విషయం కాదు. అందుకే ఆ చిత్రం గురించి ప్రకటన వెలువడినప్పుడు సినీ విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోయారు. 'ఇలాంటి చిత్రాలు చేస్తేనే నటుడు అనిపించుకుంటావ్..' అని తండ్రి ఏయన్నార్ చెప్పడంతో మరో ఆలోచన లేకుండా నాగార్జున ముందడుగేశారు. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన ఈ సినిమా 1997లో విడుదలై, మంచి విజయం అందు కుంది. రెండు జాతీయ పురస్కారాలు (బెస్ట్ మ్యూజిక్ డైరెక్షన్ –కీరవాణి), స్పెషల్ మెన్షన్ – యాక్టర్ (నాగా ర్జున), తొమ్మిది నంది, మూడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సాధించింది. ఈ సినిమాలో నటించిన తర్వాత వ్యక్తిగా తనలో ఎంతో పరిణతి వచ్చిందని నాగార్జున ఓ సందర్భంలో తెలిపారు. 'శ్రీరామదాసు', 'శిరిడిసాయి', 'ఓం నమో వేంకటేశాయ' తదితర చిత్రాలతోనూ తెరపై భక్తి రసాన్ని పండించారు.

**స్టార్‌ని చేసిన కొత్త ప్రతిభ**

కొత్త వారికి అవకాశం ఇవ్వడంలో రిస్కే కాదు.. విజయమూ ఉందని ఎన్నోసార్లు నిరూపించారు నాగార్జున. సుదీర్ఘ నట ప్రస్థానంలో సుమారు 40 మంది దర్శకులను టాలీవుడ్‌కి పరిచయం చేశారు. రామ్‌గోపాల్ వర్మ (శివ), వైవీఎస్ చౌదరి (శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి), లారెన్స్ (మాస్), విజయ్ బిన్నీ (నా సామిరంగ) తదితరులు ఆ జాబితాలోకే వస్తారు. తాను స్టార్ కావడానికి కారణం ఓ రకంగా నూతన దర్శకులే అంటుంటారు నాగ్.

**బుల్లితెరపైనా 'బాస్'!**

'బాస్'గా వెండితెరపైనే కాదు 'బిగ్‌బాస్' హోస్ట్‌గా బుల్లితెరపై తనదైన ముద్ర వేశారు. వరుసగా ఐదు సీజన్ల (%దీఅస్త్రన్ర దీశం% 3,4,5,6,7)కు వ్యాఖ్యాతగా వ్యవహరించడం అరుదు. సెప్టెంబరు 1న ప్రారంభం కానున్న 8వ సీజన్‌కూ ఆయనే వ్యాఖ్యాత. 'ఓటీటీ బిగ్‌బాస్'లోనూ హోస్ట్‌గా సందడి ఆయనదే. 'మీలో ఎవరు కోటీశ్వరుడు' కార్యక్రమానికి నాగ్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గతంలో, తాను నిర్మించిన 'యువ' సీరియల్‌లో తళుక్కున మెరిశారు.

**ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం..**

అభిమానులకు ఆయన ఎప్పటికీ 'మన్మథుడు', 'గ్రీకువీరుడు'. ఆరు పదుల వయసులోనూ గ్లామర్‌గా కనిపిస్తూ.. తనయులకు పోటీనివ్వడం వెనుక కారణం వ్యాయామమే అని చెబుతారు నాగ్. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండడం, వర్కౌట్ చేయడమే తన అందం రహస్యమంటారు. 'శివ' సినిమా నుంచి ఆయన ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టారట. 'వ్యాయామం చేశావా?' అని ఎవరూ అడగరు.. మనకు మనమే ప్రశ్నించుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని సూచిస్తుంటారు. ప్రత్యక్షంగా ఆ మాటను విని, ఆచరణలో పెట్టి.. సత్ఫలితం చూసిన వారిలో దర్శకుడు పూరి జగన్నాథ్ ఒకరు. 1986లో 'విక్రమ్'తో హీరోగా పరిచయమైన నాగ్ వంద చిత్రాలకు చేరుకున్నారు. తాజాగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 'కుబేర' నటించగా.. తమిళ స్టార్ రజనీకాంత్ కూలీ సినిమాలో విలక్షణంగా నటించారు.

**'సెల్యులాయిడ్ సైంటిస్ట్' నాగార్జున**

అక్కినేని నట వారసుడిగా ఆరంగ్రేటం చేసిన 'కింగ్' నాగార్జున.. కెరీర్ ప్రారంభం నుంచీ వైవిధ్యమైన చిత్రాలు, విలక్షమైన పాత్రల్లో నటిస్తూ 'ట్రెండ్ సెట్టర్' గా నిలిచారు. ఒకే రకమైన ఇమేజ్ కు పరిమితం అవ్వకుండా, ఎప్పటికప్పుడు విభిన్నమైన కథలు ఎంపిక చేసుకుంటూ టాలీవుడ్ 'పాత్ బ్రేకర్' అనిపించుకున్నారు. స్టార్ డైరెక్టర్స్ వెంట పరుగులు తీయకుండా, ఇండస్ట్రీకి న్యూ టాలెంట్‌ని పరిచయం చేస్తూ 'సెల్యులాయిడ్






3వ పేజీలో...



2వపేజీ తరువాయి...

సినిమాలపై దృష్టి సారించారు. 2017లో 'ఖైదీ నెం. 150'తో రీ-ఎంట్రీ ఇచ్చి, మళ్లీ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటారు. వ్యక్తిగత జీవితంలో, సురేఖతో వివాహం, ముగ్గురు సంతానం (రామ్ చరణ్, సుస్మిత, శ్రీజ) ఆయన జీవితానికి స్థిరత్వాన్ని ఇచ్చాయి.

మెగాస్టార్ చిరంజీవి తెలుగు సినిమాకు ఒక ఆణిముత్యం. నటన, నృత్యం, సామాజిక సేవ, రాజకీయాల్లో ఆయన చూపిన బహుముఖ ప్రతిభ అసాధారణం. ఎన్నో సవాళ్లను అధిగమించి, రికార్డులు సృష్టించి, అవార్డులు అందుకున్న చిరంజీవి, తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన ప్రస్థానం యువతకు స్ఫూర్తి, సినీ పరిశ్రమకు గర్వకారణం.

### మెగా బర్త్‌డే స్పెషల్

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. 69 ఏళ్ల వయసులోనూ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రస్తుతం విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇవే కాకుండా మరిన్ని సినిమాలు చేసేందుకు చిరు రెడీగా ఉన్నారు. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో రీరిలీజ్ ట్రెండ్ నడుస్తుంది. ఇప్పటికే పలు హీరోల సినిమాలు మరోసారి అడియన్స్ ముందుకు వచ్చాయి. ఒకప్పుడు థియే టర్లలో డిజాస్టర్ అయిన సినిమాలు.. ఇప్పుడు మరోసారి ప్రేక్షకులను అలరిస్తున్నాయి. అయితే అప్పటి కంటే ఇప్పుడే అత్యధిక వసూళ్లు రాబడు తున్నాయి. ఇటీవల కొన్ని సినిమాలు రీరిలీజ్‌లో సత్తా చాటుతున్నాయి. వాటికి ఏమాత్రం క్రేజ్ తగ్గట్లేదు. ఆ సినిమాలు చూసేందుకు ఫ్యాన్స్ ఎగ బడుతున్నారు. ఇప్పుడు మరో సూపర్‌హిట్ సిని మా రీరిలీజ్‌కు రెడీ అయ్యింది. అదే మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన స్టాలిన్ సినిమా. కోలీవుడ్ డైరెక్టర్ మురుగదాస్ దర్శ కత్వం వహించిన ఈ చిత్రం 2006లో విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇప్పుడు దాదాపు 19 ఏళ్ల తర్వాత ఈ సినిమా రీరిలీజ్ కాబోతుంది. ఈ సినిమా విడుదల తేదీని స్వయంగా చిరంజీవి అధికారి కంగా ప్రకటించారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆగస్ట్ 22న ఈ సినిమాను రీరిలీజ్ చేయనున్నట్లు చిరు తెలిపారు.

'మెగాస్టార్' చిరంజీవి వరుసపెట్టి సినిమాలు చేస్తున్నారు. ఒకేసారి మూడు నాలుగు సినిమాలు లైన్‌లో పెట్టారు. ఇప్పటికే 'విశ్వంభర' షూటింగ్ ఫినిష్ చేశారు. వశిష్ట డైరెక్ట్ చేస్తున్న ఈ సోషియో ఫాంటసీ మూవీ.. విజువల్ వండర్‌గా రాబోతోంది. ఇదే ఏడాదిలో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఇక 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి హిట్ తర్వాత అనిల్ రావిపూడితో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నారు. వచ్చే సంక్రాంతి టార్గెట్‌గా మెగా 157 వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా షూటింగ్ దూసుకుపోతోంది. అనుకున్న దాని కంటే ముందుగానే షూటింగ్ పూర్తి చేసుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు అనిపిస్తోంది.

అనిల్ రావిపూడి సినిమా తర్వాత.. 'దసరా' డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి అదిరిపోయే యాక్షన్ ఎంటర్టైనర్ చేయబోతున్నారు. అలాగే బాబీ లాంటి దర్శకులు మెగా స్టార్ లిస్ట్‌లో ఉన్నారు. ఇలా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్న చిరంజీవి.. ఈసారి తన బర్త్ డేకి అదిరిపోయే అప్‌డేట్స్ ఇవ్వడానికి రెడీ అవుతున్నారు. ఆగస్ట్ 22న మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే ఉంది. ఈ సంద ర్భంగా మెగా 157 టైటిల్ అనౌన్స్ చేయబోతున్నట్టుగా తెలుస్తోంది. టైటిల్‌తో పాటూ మూవీ రిలీజ్ డేట్ కూడా అనౌన్స్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారట.

ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విశ్వంభర నుంచి సాలిడ్ అప్‌డేట్ కూడా చిరంజీవి బర్త్ డే రోజున వచ్చే చాన్స్ ఉందంటున్నారు. ఇప్పటి వరకు ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించలేదు. దీంతో ఈసారి బర్త్ డే గిఫ్ట్‌గా విడుదల తేదీతో పాటు సాలిడ్ గ్లింప్స్ రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. మొత్తంగా మరో మూడు వారాల్లో మెగా బ్లాస్టింగ్ జరగబోతుందనే చెప్పాలి. చిరంజీవి ఫాన్స్ బర్త్ డే కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అభిమానులకు చిరు ఏం సర్‌ప్రైజ్ స్తారో చూడాలి.



మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్నచిత్రం 'విశ్వంభర'. ఈ సినిమా అప్? డేట్స్? కోసం ఫ్యాన్స్? ఎంతగానో ఎదురుచుస్తున్నారు. ఆగస్టు 22న చిరు బర్త్‌డే. మెగాస్టార్ పుట్టినరోజు కానుకగా మూవీ టీమ్? బిగ్ అప్‌డేట్ ప్లాన్? చేస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన టీజర్?ను విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ విషయం అభిమానుల్లో ఫుల్? జోష్? నింపుతోంది.

### నిర్మాతల పనుల వల్లే?

'విశ్వంభర' సినిమా 2025 జనవరి 10న థియేటర్లలో విడుదల కావాల్సి ఉంది. కొన్ని కారణాల వల్ల నిర్మాణ పనులు అనుకున్న సమయానికి పూర్తి కాకపోవడంతో సినిమా విడుదల తేదీని మేకర్స్ వాయిదా వేస్తున్నట్లు ప్రకటిం చారు. అయితే అప్పటి నుంచి సినిమా అప్?డేట్స్? అంతగా బయటికి రాలేవు. దీంతో మెగా ఫ్యాన్స్ నిరాశలో ఉన్నారు. ఈ క్రమంలో వారిలో జోష్ నింపేందుకు చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా సినిమా టీజర్ అప్‌డేట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఇటీవల హైదరాబాద్‌లో ఈ సినిమాకు సంబంధించి చిరంజీవి, బాలీవుడ్ బ్యూటీ మౌని రాయ్‌లపై ఓ పాటను చిత్రీకరించారు. మౌనీ రాయ్?- చిరు స్పెషల్? సాంగ్? ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా, వాటిని చిత్ర బృందం సామాజిక మాధ్యమాల నుంచి తొలగించింది. ఆ తర్వాత సాంగ్? షుట్? పూర్తైనట్లు చిన్న గ్లింప్స్?ను మేకర్స్ సినిమా అఫిషియల్? సైట్?లో విడుదల చేశారు.

### రిలీజ్ డేట్?ను కూడా ఆ రోజునే ?

ఆగస్టు 22వ తేదీన టీజర్?తో పాటు సినిమా రిలీజ్ తేదీని కూడా మేకర్స్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు ఫిల్మ్ నగర్?లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇదిలా ఉండగా, 'విశ్వంభర'లో చిరు ఓ పాట పాడనున్నారని తెలుస్తోంది. అస్కార్ అవార్డ్ విన్నర్, సంగీత దర్శకుడు కీరవాణి మ్యూజిక్?కు మెగాస్టార్ తన గాత్రం అందివ్వనున్నట్లు టాక్ వినిపిస్తోంది.

## 'అన్నమయ్యే' అనిపించేంతగా..

'శివ' తర్వాత నాగ్ ఇమేజ్ పూర్తిగా మారిపోయింది. హిట్ వచ్చింది కదా అని అదే పంథాలో వెళ్తే ఆయన నాగార్జున ఎందుకవుతారు? 'గోవిందా గోవిందా'లాంటి సూపర్ నేచురల్ హెయిస్ట్ ఫిల్మ్, 'నిన్నే పెళ్లాడతా' వంటి ఫ్యామిలీ డ్రామా, 'హలో బ్రదర్'లాంటి యాక్షన్ ఎంటర్‌టైనర్‌లతో అలరించిన ఆయన.. 'అన్నమయ్య'తో మరో కొత్త కోణాన్ని పరిచయం చేశారు. మాస్ ఆడియన్స్‌లో క్రేజ్ ఉన్న అగ్ర నటుడు ఆధ్యాత్మిక సినిమా చేయడమంటే మామూలు విషయం కాదు. అందుకే ఆ చిత్రం గురించి ప్రకటన వెలువడినప్పుడు సినీ విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోయారు. 'ఇలాంటి చిత్రాలు చేస్తేనే నటుడు అనిపించుకుంటావ్..' అని తండ్రి ఏయన్నార్ చెప్పడంతో మరో ఆలోచన లేకుండా నాగార్జున ముందడుగేశారు. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన ఈ సినిమా 1997లో విడుదలై, మంచి విజయం అందు కుంది. రెండు జాతీయ పురస్కారాలు (బెస్ట్ మ్యూజిక్ డైరెక్షన్ -కీరవాణి), స్పెషల్ మెన్షన్ - యాక్టర్ (నాగార్జున), తొమ్మిది నంది, మూడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సాధించింది. ఈ సినిమాలో నటించిన తర్వాత వ్యక్తిగా తనలో ఎంతో పరిణతి వచ్చిందని నాగార్జున ఓ సందర్భంలో తెలిపారు. 'శ్రీరామదాసు', 'శిరిడిసాయి', 'ఓం నమో వేంకటేశాయ' తదితర చిత్రాలతోనూ తెరపై భక్తి రసాన్ని పండించారు.




సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 29 2025 

# ఓటీటీలో ఈ వారం

**ప్రతి వారం కూడా ఇటు థియేటర్ అటు ఓటీటీలో వైవిధ్యమైన చిత్రాలు ప్రేక్షకులని అలరించే చిత్రాలు వస్తూనే ఉంటాయి. అయితే ఈ వారం థియేటర్‌లోకి చిన్న సినిమాలే వస్తుండడంతో ఓటీటీలో వైవిధ్యమైన కంటెంట్ అందుబాటులోకి వస్తుంది. థియేటర్‌లో సుందరకాండ. త్రిభాణదారి బార్బరిక్,అర్జున్ చక్రవర్తి, కన్యా కుమారి వంటి చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. జాన్వీ కపూర్ పరమ సుందరి వీకెండ్‌లో బిగ్ స్క్రీన్‌పై సందడి చేయనుంది. ఇక ఆగస్టు చివరి వారంలో ఓటీటీలోకి ఏ సినిమాలు వస్తున్నాయి? అనేది చూస్తే..**

### యుద్ధం మొదలైంది

యుద్ధం ఇప్పుడే మొదలైందంటూ ఇటీవలే 'కింగ్డమ్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు కథానాయకుడు విజయ్ దేవరకొండ. ఆయన ప్రధాన పాత్రలో గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. థియేటర్లలో అలరించిన ఈ సినిమా ఇప్పుడు బుధవారం నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో సందడి చేయడానికి సిద్ధమైంది. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా చిత్రమిది. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో సత్యదేవ్ కీలక పాత్ర పోషించారు.

### యవ్వన ప్రేమలోని మధుర జ్ఞాపకాలు

తను మనసు ఇచ్చిన వారికి నచ్చే విధంగా ఉండాలని అందంగా తయారవుతూ.. కొత్త కొత్త బట్టల్లో మెరిసిపోతూ తమలో ఉన్న లోపాల్ని సరిదిద్దుకోవడానికి ప్రయత్నిస్తుంటారు చాలా మంది ప్రేమికులు. ఇప్పుడీలానే ఓ అమ్మాయి తన ఉంగరాల జుట్టుని సిల్కీగా మార్చుకోవాలని అనుకుంటోంది. ఆమె కథే 'లవ్ అన్‌టాంగిల్డ్'. నామ్ కూంగ్ సన్ దర్శకత్వం వహించారు, గాంగ్ మ్యుంగ్, షిన్ యున్ సూ, చా వూ-మిన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. యవ్వన ప్రేమలోని మధుర జ్ఞాపకాలు అంటూ ఇటీవలే విడుదలైన ట్రైలర్‌తో ఆకట్టుకున్న ఈ సినిమా శుక్రవారం నెట్‌ఫ్లిక్స్‌లో రావడానికి సిద్ధమైంది.

### 'గెవి' న్యాయ పోరాటం

సర్వైవల్ థ్రిల్లర్‌గా, న్యాయపోరాటం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'గెవి'. ఈ తమిళ చిత్రానికి దయాలన్ దర్శకత్వం వహించారు. షీలా, జాక్విలిన్ లిడియా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇటీవలే థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా మంచి హిట్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడిది బుధవారం నుంచి సన్‌నెక్స్ట్ వేదికగా మీ ఇళ్లలో సందడి చేయడానికి సిద్ధమైంది. సమాజంలో అణచివేతకు గురై, జీవన పోరాటాన్ని సాగిస్తున్న అణగారిన వర్గాలు హక్కుల కోసం చేసే పోరాటం చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. అణచివేత కారణంగా వారి జీవితాలు ఎలాంటి మలుపులు తిరిగాయి? అనే ఆసక్తికర కథాంశంతో దీన్ని తీర్చిదిద్దారు.

జీ5, నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, సోనీలైవ్, జియోహాట్‌స్టార్ వంటి ఓటీటీ ప్లాట్ ఫామ్స్ లో ఈ వారం చాలా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కానున్నాయి. ఇందులో కొన్ని క్రేజీ మూవీస్, సిరీస్ కూడా ఉన్నాయి. అవేంటో ఓ సారి చూసేద్దాం.

### ర్యాంబో ఇన్ లవ్

దాదాపు దివాళా తీసిన ర్యాంబో అనే ఎంటర్ ప్రెన్యూర్ కు తన వ్యాపారాన్ని కాపాడుకోవడానికి కొత్త ఇన్వెస్టర్ కావాలి. అతనికి సహాయం చేసే ఇన్వెస్టర్ ఎవరో కాదు అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్. అతను ఇంతకు ముందు ఆమెను మోసం చేస్తాడు. ఫలితంగా అతని వ్యక్తిగత, వృత్తిగత జీవితంలో గందరగోళం నెలకొంటుంది. ఈ కామెడీ రొమాంటిక్ సిరీస్ ర్యాంబో ఇన్ లవ్ ఆగస్టు 29 నుంచి జియోహాట్‌స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. ఇందులో పాయల్ చెంగప్ప, అభినవ్ మణికంఠ తదితరులు నటించారు.

### 4.5 గ్యాంగ్

కేరళ రాజధానిలో జరిగే ఈ 4.5 గ్యాంగ్ మూవీ కథలో మురికివాడలకు చెందిన నలుగురు వ్యక్తులు, ఒక మరుగుజ్జు నగర అండర్ వరల్డ్ పై ఆధిపత్యం చెలాయించడానికి వస్తారు. పాల వ్యాపారాన్ని నియంత్రిస్తూ, తిరువనంతపురంలోని వందకు పైగా దేవాలయాలకు పూలు పంచుతూ ఒక సామ్రాజ్యాన్ని నిర్మిస్తారు. ఈ యాక్షన్ థ్రిల్లర్ లో సంజు శివరామ్, దర్శన రాజేంద్రన్, ఇంద్రన్స్, జగదీష్, ప్రశాంత్ అలెగ్జాండర్, శాంతి బాలచంద్రన్, జరీన్ షిహాబ్, విష్ణు అగస్త్య, అనూప్ మోహన్దాస్ తదితరులు నటించారు. ఇది ఓటీటీలోకి ఆగస్టు 29న రానుంది. సోనీ లివ్ లో స్ట్రీమింగ్ అవుతుంది.

### శోధ

శోధ వెబ్ సిరీస్ ఓ సస్పెన్స్ థ్రిల్లర్. మడికేరిలో లాయర్ అయిన రోహిత్ తన భార్యను గుర్తుపట్టడంలో విఫలం కావడం చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. ఘోర ప్రమాదం తరువాత, పోలీసులు అతని భార్యను ఇంటికి తీసుకువస్తారు. కానీ రోహిత్ మాత్రం ఆమె చీటర్ అని అంటాడు. సిరి రవికుమార్, అరుణ్ సాగర్, అనూష రంగనాథ్ తదితరులు నటించారు. ఆగస్టు 29 నుంచి జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది ఈ సిరీస్.

### థండర్ బోల్ట్స్

అసాధారణ యాంటీహీరోల బృందం వారి గతంలోని చీకటి మూలలను ఎదుర్కోవటానికి బలవంతం చేసే ప్రమాదకరమైన మిషన్ కోసం బయలుదేరింది. ఇందులో ఫ్లోరెన్స్ పగ్, సెబాస్టియన్ స్టాన్, వ్యాట్ రస్సెల్, ఓల్గా కురిలెంకో, లూయిస్ పుల్మన్, గెరాల్డిన్ విశ్వనాథన్, క్రిస్ బాయర్, వెండెల్ పియర్స్, డేవిడ్ హార్బర్, హన్నా జాన్-కామెన్, జూలియా లూయిస్-డ్రేఫస్ తదితరులు యాక్ట్ చేశారు. ఆగస్టు 27న జియోహాట్‌స్టార్‌లో రిలీజ్ కానుంది ఈ సూపర్ హీరో మూవీ.

### మెట్రో.. ఇన్ దినో

మెట్రో ఇన్ దినో ఒక మెట్రోపాలిటన్ నేపథ్యంలో ప్రేమలోని వివిధ అంశాలు, రంగులు, దశలు, మనోభావాలను అన్వేషిస్తూ సాగుతుంది. నాలుగు జంటలకు సంబంధించిన రొమాంటిక్ స్టోరీగా సాగుతుంది. ఆదిత్య రాయ్ కపూర్, సారా అలీ ఖాన్, అలీ ఫజల్, ఫాతిమా సనా షేక్, కొంకణా సేన్ శర్మ, పంకజ్ త్రిపాఠి, నీనా గుప్తా, అనుపమ్ ఖేర్, సస్వతా ఛటర్జీ నటించారు. ఆగస్టు 29న నెట్ ఓటీటీ విడుదల తేదీ: ఆగస్టు 29 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో చూడొచ్చు.

### ఆగస్ట్ 25( సోమవారం)

మాల్డిటోస్ (ఫ్రెంచ్) జియో హాట్?స్టార్?
కింగ్ అండ్ కాంకరర్ (ఇంగ్లీష్) యో హాట్?స్టార్?

కే పాప్ డెమాన్ హంటర్స్ సింగ్ ఎలాంగ్ (ఇంగ్లీష్) నెట్?ఫ్లిక్స్
అప్‌లోడ్ సిరీస్ : ఫైనల్ సీజన్ (ఇంగ్లీష్) అమెజాన్ ప్రైమ్?
ది ఫ్రెండ్ (ఇంగ్లీష్)లో అందుబాటులో

ఆగస్టు 26 (మంగళవారం)
మంగళవారం కూడా ఒక్క తెలుగు సినిమా విడుదలకు లేదు.
పతి( పోలిష్) సిరీస్ -జియో హాట్ స్టార్
అబబిగెయిల్ (ఇంగ్లీష్) నెట్?ఫ్లిక్స్
ది హోమ్ (ఇంగ్లీష్) అమెజాన్ ప్రైమ్ (ఎక్స్?ట్రా మనీ చెల్లించాల్సి ఉంది)
విత్ లవ్ మేఘన్ సీజన్ 2 (ఇంగ్లీష్) నెట్?ఫ్లిక్స్
ఐ నో వాట్ యూ డిడ్ లాస్ట్ సమ్మర్ (ఇంగ్లీష్) అమెజాన్ ప్రైమ్ (ఎక్స్?ట్రా మనీ చెల్లించాల్సి ఉంది)
ఇట్స్ నెవర్ ఓవర్, జెఫ్ బక్లే (ఇంగ్లీష్) అమెజాన్ ప్రైమ్ (ఎక్స్?ట్రా మనీ చెల్లించాల్సి ఉంది)
షీ రైడ్స్ షాట్‌గన్ (ఇంగ్లీష్) అమెజాన్ ప్రైమ్ (ఎక్స్?ట్రా మనీ చెల్లించాల్సి ఉంది)

స్టాన్స్ (ఇంగ్లీష్) పారామౌంట్
టుగెదర్ (ఇంగ్లీష్) అమెజాన్ ప్రైమ్ (ఎక్స్?ట్రా మనీ చెల్లించాల్సి ఉంది
ఆగస్టు ???? (బుధవారం వినాయక చవితి)

ఈ వారం కూడా తెలుగు సినిమాలు లేవు కానీ.. రెండు తమిళ సినిమాలు ఓటీటీలోకి రానున్నాయి.
గెవి (తమిళ్) సన్? నెక్స్ట్
మాయకూతు (తమిళ్) సన్? నెక్స్ట్

థండర్ బోల్ట్స్: దఇ న్యూ ఎవెంజర్స్ (ఇంగ్లీష్ ం ఇతర భాషల్లో) %-% జియో హాట్?స్టార్

ది టెర్మినల్ లిస్ట్ : డార్క్ వోల్ఫ్ (ఇంగ్లీష్ సిరీస్) %-% అమెజాన్ ప్రైమ్ వీడియో
ఆగస్టు (గురువారం)
భాగ్ సాలే (తెలుగు) ఈటీవీ విన్
వాసంతి (మలయాళం) మనోరమ మ్యాక్స్
డే ఆఫ్ రెకొనింగ్ (ఇంగ్లీష్) జియో హాట్?స్టార్
మై డెడ్ ఫ్రెండ్ జో (ఇంగ్లీష్) జియో హాట్?స్టార్
ది థర్స్ డే మర్డర్ క్లబ్ (ఇంగ్లీష్) నెట్?ఫ్లిక్స్
రుమా ఉంటుక్ అలీ (ఇండోనేషియన్) నెట్?ఫ్లిక్స్
లవ్ ఉంటాంగ్లడ్ (కొరియన్) నెట్?ఫ్లిక్స్
టూ గ్రేవ్స్ (స్పానిష్ సిరీస్) నెట్?ఫ్లిక్స్
ఆగస్టు 29 (శుక్రవారం)
ఫోర్ అండ్ హాఫ్ గ్యాంగ్ (మలయాళం ం ఇతర భాషల్లో) సోని లివ్
కదా పరంజా కథ (మలయాళం) మనోరమ మ్యాక్స్
శోధ (కన్నడ)్గవవ5
కరాటే కిడ్ : లెజెండ్స్ (ఇంగ్లీష్) నెట్?ఫ్లిక్స్?
అటామిక్: వన్ హెల్ ఆఫ్ ఏ రైడ్ (ఇంగ్లీష్) జియో హాట్?స్టార్
హెల్లోఫో సమ్మర్ (ఇంగ్లీష్) హులు
మై మదర్స్ వెడ్డింగ్ (ఇంగ్లీష్) అమెజాన్ ప్రైమ్ (ఎక్స్?ట్రా మనీ చెల్లించాల్సి ఉంది)
రెడ్ సోంజా (ఇంగ్లీష్) అమెజాన్ ప్రైమ్ (ఎక్స్?ట్రా మనీ చెల్లించాల్సి ఉంది)
వైస్ ఈజ్ బ్రోక్ %ఎఱషెవ అం దీతీశీవెవ% (ఇంగ్లీష్) ముబీ
ఆగస్టు ???? (శనివారం)
హౌ ఐ లెఫ్ట్ ది ఓపస్ డై (స్పానిష్ డాక్యుమెంటరీ) జియో హాట్?స్టార్

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం ఆగస్ట్ 29 2025




## (సెప్టెంబర్ 2న జీవిత రాజశేఖర్ పుట్టినరోజు)

తెలుగు చిత్రసీమలోని అరుదైన జంటల్లో జీవిత– రాజశేఖర్ సైతం చోటు సంపాదించారు. అంతకు ముందు నటిగా రాణించిన జీవిత, తరువాతి రోజుల్లో రాజశేఖర్ హిట్ పెయిర్ గా అలరించారు. ఆ పై జీవిత కాస్తా జీవితా రాజశేఖర్ అయ్యారు. అప్పటి నుంచీ తన పతిదేవుని విజయానికై జీవిత సైతం తనవంతు కృషి చేశారు. అందువల్లే రాజశేఖర్ విజయం వెనుక ఉన్నది జీవిత అని సినీజనం సైతం ఇట్టే చెప్పేస్తారు. జీవిత 1966 సెప్టెంబర్ 2న జన్మించారు. ఆమె బాల్యం, విద్యాభ్యాసం చెన్నైలోనే సాగాయి. మాతృభాష తెలుగయినా, ఆమెకు ఆరంభంలో తమిళ చిత్రాలలోనే అవకాశాలు లభించాయి. టి.రాజేందర్ తెరకెక్కించిన 'ఉరవై కాద కిలి' చిత్రంతో తొలిసారి జీవిత తెరపై కనిపించారు.

"కార్యేషు దాసి కరణేషు మంత్రి" అంటూ శాస్త్రకారులు స్త్రీని షట్కర్మయుక్తగా చిత్రీకరించారు. చిత్రసీమలో అలాంటివారు అరుదుగా కనిపిస్తారు. నటి, దర్శకురాలు జీవితను చూస్తే ఆమె నిజంగానే షట్కర్మయుక్త అనిపిస్తారు. తన భర్త డాక్టర్ రాజశేఖర్ ను హీరోగా నిలపడంలోనూ, స్టార్ హీరోని చేయడంలోనూ, అతని విజయానికి వెన్నెముకగా నిలచి జీవిత సాగుతున్నారు. తెలుగు చిత్రసీమలో అలా సాగిన వారిలో కృష్ణ, విజయనిర్మల దంపతులు ముందుగా గుర్తుకు వస్తారు. తరువాత జీవిత, రాజశేఖర్ ఆదర్శంగా కనిపిస్తారు. తమిళనాట బహుముఖ ప్రజ్ఞతో సాగిన టి.రాజేందర్ రూపొందించిన 'ఉరవై కథా కిలి' అనే తమిళ చిత్రంతో జీవిత తెరంగేట్రం చేశారు. తరువాత "సెల్వి, నానే రాజా నానే మంత్రి, ఇలమై, ఎంగ కురల్, ఆయిరమ్ కన్నుదయాల్, ధర్మపత్ని" వంటి తమిళ చిత్రాలలో నటించి అలరించారు.



కె.వాసు దర్శకత్వంలో రూపొందిన 'డామిట్ కథ అడ్డం తిరిగింది' చిత్రంతో తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టారు జీవిత. "తలంబ్రాలు, బావామరదుల సవాల్, జానకిరాముడు, స్టేషన్ మాస్టర్, ఆహుతి, అన్నాచెల్లెలు, మంచివారు మావారు, అంకుశం" చిత్రాలలో నటించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా రాజశేఖర్ తో కలసి ఆమె నటించిన "తలంబ్రాలు, ఆహుతి, అంకుశం" చిత్రాలు నటిగా మంచి పేరు సంపాదించి పెట్టాయి. రాజశేఖర్ హీరోగా 'మగాడు' చిత్ర నిర్మాణంలో జీవిత పాలు పంచుకున్నారు. రాజశేఖర్ హిట్ పెయిర్ గా సాగిన జీవిత, ఆయనతో వివాహం అయిన తరువాత సినిమాలకు దూరంగా జరిగారు. భర్త స్టార్ హీరోగా నిలవడానికి ఓ భార్యగా జీవిత ఎంతో నైతిక బలం అందించారు.

రాజశేఖర్ హీరోగా రూపొందిన 'శేషు' చిత్రానికి తొలిసారి దర్శకత్వం వహించిన జీవిత, ఆ తరువాత భర్త హీరోగా రూపొందిన "ఎవడైతే నాకేంటి, సత్యమేవ జయతే, మహంకాళి" చిత్రాలకూ మెగాఫోన్ పట్టుకున్నారు. జీవిత, రాజశేఖర్ దంపతులకు ఇద్దరు అమ్మాయిలు %–% శివానీ, శివాత్మిక. వారిద్దరూ కన్నవారి బాటలోనే పయనిస్తూ నటనలో అడుగు పెట్టారు. రాజశేఖర్ ఇప్పటికీ హీరో పాత్రలే వేస్తూ సాగుతున్నారు. ఆయన పయనంలో సదా జీవిత నీడగానే ఉన్నారు. అలాగే తమ పిల్లల నటజీవితం బాగుండేందుకు తగిన ప్రణాళికలు రచిస్తున్నారు. జీవిత, రాజశేఖర్ దంపతులు చిత్రసీమలో అందరికీ సన్నిహితంగా సాగుతున్నారు.








# బర్త్‌డే స్పెషల్

## (సెప్టెంబర్ 2న పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు)

సినీ నటుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జపాలని జనసైనికులు, అభిమానులు వివిధ సేవా కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజల మనిషిగా సమాజ శ్రేయోభిలాషిగా జనహితాన్ని కోరుకునే పవన్ నిండు నూరేళ్లు ఆరోగ్యం, ఆనందాలతో వర్ధిల్లాలని ఇటు రాజకీయనాయకులు, అటు సినీ అభిమానులు, కుటుంబ సభ్యులు అందరూ కోరుకుంటున్నారు. ఆయన అభిమానులు, జనసైనికులు.. సేవా కార్యక్రమాలతో అభిమానాన్ని చాటుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా సెప్పెంబర్ 2 ముస్తాబవుతుండగా పిఠాపురంలో మాత్రం పవన్ పుట్టిన రోజు వేడుకలు మా ఎమ్మెల్యేగారి తాలూకా అంటూ అక్కడి ప్రజలు పండుగలా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు...

## ఎక్కడికక్కడే సేవా కార్యక్రమాలు...

పవన్ కల్యాణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని అన్ని నియోజకవర్గాల్లోనూ ఆయన అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు ఎక్కడిక్కడే సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజవర్గాల్లో ఈ వేడుకలు మరింత ప్రత్యేకంగా జరుగుతున్నాయి. కాకినాడ పార్లమెంటు నియోకవర్గ పరిధిలో పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. కాకినాడలో మెగా రక్తదాన శిబిరం, మెగా వైద్య శిబిరంలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు.

## పవన్ పుట్టినరోజు సందర్భంగా సినిమా అప్‌డేట్

పవర్ స్టార్ బర్త్ డే సందర్భంగా.. సెప్టెంబర్ 2వ తేదీన రెండు సినిమాలు రీ రిలీజ్‌కు రెడీ అవుతున్నాయి. ఇప్పటికే 'తమ్ముడు' మూవీని రీ-రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. అలాగే, గీతా ఆర్ట్స్ బ్యానర్ వారు కూడా 'జల్సా'ను రీ రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ సినిమాలు గతంలోనే పలుమార్లు రీ రిలీజ్ కాగా.. మరి ఈసారి ఎలా సందడి చేస్తాయో చూడాలి. "ఓజీ' ఈ ఏడాది సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లోనూ, సినీ వర్గాల్లోనూ అంచనాలు పెరిగి పోయాయి. యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపొందుతున్న ఈ మూవీకి సుజీత్ దర్శకత్వం వహిస్తుండగా, డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత డీవీవీ దానయ్య భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం.. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కానుకగా సూపర్ బర్త్‌డే సర్‌ప్రైజ్ ప్లాన్ చేశారట మేకర్స్. పవన్ పుట్టిన రోజైన సెప్టెంబర్ 2న ఈ సినిమా నుంచి ఓ స్పెషల్ రొమాంటిక్ సాంగ్ విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 29 2025




యాంకర్ స్రవంతి చొక్కారపు మరోసారి చీరలో కనువిందు చేసింది. ఆకుపచ్చ డిజైనర్ జాకెట్‌తో ఎర్రటి చీరతో ఎంతో ట్రెడిషనల్‌గా రెఢీ అయి కుర్రాళ్లకు కనువిందు చేసింది. అంతేకాక జాకెట్‌పై లక్ష్మీదేవి ఫొటోతో వర్క్ చేయించి మరీ వేసుకుంది. ఇంతకీ ఈ పిక్స్ ఎందుకు దిగింది అనుకుంటున్నారా. అదేనండీ ఇటీవలె శ్రావణశుక్రవారం, వరలక్ష్మీ వ్రతం కావడంతో తన ఇంట్లో ఎంతో ఘనంగా ఈ వ్రతాన్ని చేసుకుంది. ఈ సందర్భంగా ఆమె ఎంతో ప్రత్యేక అలంకరణతో ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. యాంకర్ స్రవంతి ఒక్కసారిగా పుష్ప సినిమా ఇంటర్వ్యూతో లైమ్ లైట్‌లోకి వచ్చింది. ఆ ఇంటర్వ్యూలో రాయలసీమ యాసలో మాట్లాడుతూ ఆకట్టుకుంది. ఇక ఆ తర్వాత బిగ్ బాస్ ఓటీటీ సీజన్‌లో అవకాశం రావడం.. అక్కడ కూడా తన ఆటిట్యూడ్, అందంతో తెలుగువారిని ఆకట్టుకుంది ఈ భామ. ఇక అది అలా ఉంటే తాజాగా స్రవంతి కొన్ని ఫోటోలను తన సోషల్ మీడియాలో పంచుకుంది. ప్రస్తుతం ఆ ఫోటోస్ వైరల్ అవుతున్నాయి. యాంకర్ స్రవంతి విషయానికి వస్తే.. యూట్యూబ్‌లో ఓ ఛానల్ యాంకర్‌గా కెరీర్ ప్రారంభించిన స్రవంతి చొక్కారపు. తన అంచదందాలతో పాటు చురుకైన మాటలతో అతి తక్కువ కాలంలోనే బాగా పాపులర్ అయ్యింది. ఇక అదే పాపులారిటీతో బిగ్ బాస్ హౌజ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చి.. అటెన్షన్‌కు తనవైపుకు తిప్పుకుంది. ఈ భామకు పెళ్ళైనప్పటికీ గ్లామర్ షో మాత్రం తగ్గించలేదు.

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదలై ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీ దేవి విజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

రీఎంట్రీలో కూడా హీరోయిన్‌గా వస్తున్నారు ..ఎలా ఫీలవుతున్నారు?
చాలా హ్యాపీగా ఉంది. ఏ యాక్టర్ కైన మంచి క్యారెక్టర్ చేయాలని ఉంటుంది. ఏదైనా క్యారెక్టర్ స్ట్రాంగ్‌గా ఉండాలి. ఇందులో చాలా మీనింగ్ ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నాను.

అన్ని చోట్ల నుంచి చాలా మంచి అప్రిషియేషన్స్ వస్తున్నాయి. ఇది చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా కొత్త పాయింట్ తో వస్తున్న ప్రాజెక్టు. ఒక ఆడియన్‌గా ఈ సినిమా నాకు చాలా నచ్చింది. అవుట్ పుట్ చాలా అద్భుతంగా వచ్చింది. చాలా ఫ్రెష్ కంటెంట్. అందరూ థియేటర్ కి వెళ్లి చాలా ఎంజాయ్ చేయొచ్చు.

మీరు సినిమాలకి బ్రేక్ ఇవ్వడానికి కారణం ఏమిటి?
నేను హీరోయిన్‌గా చేస్తున్న రోజుల్లోనే పెళ్లి చేసుకున్నాను. పెళ్లి ఇంట్లో ముందుగానే ప్లాన్ చేశారు. తర్వాత అమ్మాయి పుట్టింది. అలా సినిమాలకి ఒక బ్రేక్ వచ్చింది. ఆ తర్వాత టీవీలో కొన్ని ప్రోగ్రామ్స్ చేశాను. ఇన్ని సంవత్సరాల గ్యాప్ తర్వాత స్క్రీన్ మీద చూసుకోవడం చాలా ఎక్సైటింగ్ గా ఉంది.
లాస్ట్ ఇయర్ ఈశ్వర్ సినిమా రీ రిలీజ్ అయింది. అది కూడా చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. ఇప్పుడు మా అమ్మాయి పెద్దదయింది. మరిన్ని సినిమాలు చేయడానికి అవకాశం దొరికింది.

సుందరకాండలో మీ క్యారెక్టర్ చెప్పినప్పుడు ఎలా అనిపించింది?
డైరెక్టర్ గారు ఈ కథ చెప్పగానే షాక్ అయ్యాను. చాలా కొత్త స్క్రిప్ట్. కొంచెం సమయం కావాలని అడిగాను. కానీ డైరెక్టర్ గారు అంత టైం ఇవ్వలేదు. ఆయన చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. చెప్పినట్టే అద్భుతంగా తీశారు. సినిమా చాలా బాగా వచ్చింది. మంచి ఎంటర్‌టైనర్ ఇది.
నా క్యారెక్టర్ లో చాలా డిఫరెంట్ ఎమోషన్స్ ఉన్నాయి. చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను. ఇందులో ఫిమేల్ క్యారెక్టర్స్ అన్నీ చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి.
ఇందులో ఈ స్కూల్ డ్రెస్ వేసుకునే అవకాశం వచ్చింది. అది చాలా మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్. చాలా ఫోటోలు తీసి దాచుకున్నాను. ఇది ఒక మెమొరబుల్ క్యారెక్టర్. ఇప్పటివరకు నేను ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 29 2025





ఈ టాల్ లేడీ రీసెంట్‌గా ప్రస్తుతం ఫరియా అబ్దుల్లా గామా అవార్డ్స్‌లో పాల్గొంటుంది. ఈ సందర్భంగా జరిగిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్న ఫరియా కుర్రాళ్లకి మత్తెక్కించే డ్రెస్ వేసుకుని ఆ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా అంతటా అవే పిక్స్ వైరల్ అవుతున్నాయి. బ్లాక్ కలర్ డ్రెస్సులో ఎద సౌందర్యాన్ని చూపిస్తూ కుర్రాళ్లకు వర్షాకాలంలో చెమటలు పట్టేలా చేస్తోంది. అవకాశాల తగ్గడం వల్లో..లేక తనను అందరూ మర్చిపోయారని అనుకుందో ఏమో కాని ఫరియా లేటెస్ట్ పిక్స్ మాత్రం సోషల్ మీడియాలో దుమ్మురేపుతున్నాయి. టాలీవుడ్‌లో ఏ హీరోయిన్‌కి అయినా డెబ్యూ మూవీ హిట్ అయితే చాలు వరుసగా ఆఫర్లు వస్తాయి. అయితే ఆ తర్వాత సినిమాలు హిట్ అయితేనే పేరు, అవకాశాలు తలుపు తడతాయి. ఇందుకు ఎగ్జామ్‌పుల్ జాతిరత్నాలు ఫేం ఫరియాఅబ్దుల్లా. ఫస్ట్ మూవీ కామెడీ బేస్డ్ స్టోరీ కావడంతో అమ్మడు గ్లామర్ చూపించాల్సిన అవసరం రాలేదు. కాని ఇప్పుడు మగాళ్లకు మత్తు వదిలించే అంతగా ఎక్స్‌పోజింగ్ చేస్తున్న అవకాశాలు రావడం లేదు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 29 2025


ఫెమినా మిస్ ఇండియా-2020 కిరీటాన్ని గెలుచుకున్న అందాల ముద్దుగుమ్మ మానస వారణాసి.. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన అచ్చ తెలుగమ్మాయి అనే సంగతి తెలిసిందే. గతేడాది 'దేవకీ నందన వాసుదేవ' అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. సోషల్ మీడియాలో తరచుగా తన ఫోటోలతో సందడి చేసే మానస.. తన లేటెస్ట్ ఫోటో షూట్ తో నెటిజన్ల మనసు దోచుకుంది. మానస వారణాసి.. హైదరాబాద్‌లో పుట్టి పెరిగిన అచ్చ తెలుగమ్మాయి. 2020లో ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని గెలుచుకుని దేశ వ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. 2021లో జరిగిన మిస్ వరల్డ్ పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ఈ బ్యూటీ.. 13లో స్థానం సంపాదించుకుంది. అయితే ఆమె కేవలం అందాల పోటీలకు మాత్రమే పరిమితం కాలేదు. 'బ్యూటీ విత్ ఏ పర్పస్' అనే ప్రాజెక్ట్ కింద పిల్లల రక్షణ చట్టాల గురించి అవగాహన కల్పించింది. అలాగే, పిల్లలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి 'వి కెన్' అనే ప్రచారాన్ని కూడా ప్రారంభించింది. 'దేవకీ నందన వాసుదేవ' అనే సినిమాతో హీరోయిన్ గా తెరంగేట్రం చేసింది. మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లాకి జోడీగా నటించింది. 2024లో వచ్చిన ఈ చిత్రం ఆశించిన విజయాన్ని సాధించలేదు. సోషల్ మీడియాలో యాక్టీవ్ గా  ఉంటుంది. ప్రస్తుతం మానసా వారణాసి గామా అవార్డ్స్‌లో పాల్గొంటుంది.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 29 2025 

దక్ష నాగర్కర్ తెలుగులో హుషారు అనే యూత్‌ఫుల్ సినిమాలో అదరగొట్టింది. ఆ సినిమాలో తన నటనతో పాటు అదిరిపోయే అందంతో కుర్రకారు హృదయాలను దోచుకుంది. అందంలో ఏవరికి ఏమాత్రం తీసిపోని దక్షకు ఆఫర్స్ మాత్రం రావాట్లేదు. అది అలా ఉంటే సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే దక్ష తాజాగా తనకు సంబంధించిన కొన్ని పిక్స్‌ను పంచుకుంది. ప్రస్తుతం ఆ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దక్ష నగార్కర్.. 'హుషారు'తో తెలుగులో గుర్తింపు తెచ్చుకుంది. ఆమె నటించిన 'జాంబీరెడ్డి' ద్వారా చక్కటి పెర్ఫార్మెన్స్ అందించింది. అయితే అందంలో ఏవరికి ఏమాత్రం తీసిపోని దక్షకు ఆఫర్స్ మాత్రం సరైనా అవకాశాలు రావాట్లేదు. ఇక అది అలా ఉంటే ఈ అమ్మడు అటు సోషల్ మీడియాలో యమ యాక్టివ్.. అక్కడ తాను నటిస్తున్న సినిమాలతో పాటు తన అంద చందాలతో కనుల విందు చేస్తూ మరింత పాపులర్ అవుతోంది. దక్ష ఇటీవల రవితేజ రావణాసురలో నటించింది. ఈ సినిమా ఏప్రిల్ 7న విడుదలై పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమాను దర్శకుడు సుధీర్ వర్మ తెరకెక్కించాడు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌తో కలిసి రవితేజ నిర్మాణం వహించారు. ప్రస్తుతం దక్ష గామా అవార్డ్స్‌లో పాల్గొంటుంది. గత ఏడాది ఇదే ఈ అవార్డుల కార్యక్రమంలో పాల్గొని అద్భుతమైన డాన్స్ పెర్ఫార్మెన్స్‌ని ఇచ్చింది.






టాలీవుడ్‌తో పాటు తెలుగు చిత్ర పరిశ్రమలోనే మోస్ట్ అవైటెడ్ మూవీస్‌లో ఒకటి ఓజీ. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో పవన్.. గ్యాంగ్‌స్టర్‌గా కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్లు, ఫస్ట్‌లుక్, ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. రిలీజ్‌కు ముందే ఈ సినిమా కళ్లు చెదిరే బిజినెస్ చేస్తోంది. ఈ వివరాల్లోకి వెళితే.. ఓజీ సినిమా బడ్జెట్ ఎంత? డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య ఈ ఓజీ సినిమాను దాదాపు 250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ విలన్ రోల్ పోషిస్తున్నారు. అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శుభలేఖ సుధాకర్, శియా రెడ్డి, హరీష్ ఉత్తమన్, అభిమన్యు సింగ్, అజయ్ ఘోష్‌లు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. రవి కే చంద్రన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తుండగా.. ఎస్ఎస్ థమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు.



అతి తక్కువ సమయంలో సినీరంగంలో తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న తారలు చాల మంది ఉన్నారు. మొదటి సినిమాతోనే మంచి క్రేజ్ సొంతం చేసుకుని.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ స్టార్ డమ్ సంపాదించుకున్నారు. కానీ అంతే తొందరగా ఇండస్ట్రీ నుంచి అదృశ్యమైన హీరోయిన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు, హిందీ సినీరంగాల్లో అందం, అభినయంతో ఆకట్టుకున్న తారలు చాలా మంది ఉన్నారు. కేవలం ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్స్ అయిన హీరోయిన్స్ ఉన్నారు. అయితే ఫస్ట్ మూవీతో ఓ రేంజ్ క్రేజ్ వచ్చినప్పటికీ ఆ తర్వాత అవకాశాలు అంతగా రాని ముద్దగుమ్మలు ఉన్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ మాత్రం సరైన సక్సెస్ కోసం కొన్నాళ్లపాటు ఎదురుచూసింది. అయినా ఎలాంటి బ్రేక్ రాలేదు. దీంతో నెమ్మదిగా సినిమాలకు దూరమైపోయింది. ఆమె వెండితెరపై కనిపించి మూడేళ్లు అవుతుంది. కానీ ఇప్పటికీ ఏమాత్రం క్రేజ్ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అందం, అద్భుతమైన నటనతో మెప్పించినప్పటికీ.. ఈ అమ్మడుకు అదృష్టం కలిసి రాలేదు. గ్లామర్ షోలతో కుర్రకారుకు మెంటలెక్కించిన ఈ వయ్యారి ఎవరో తెలుసా.. ? సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ ఈ బ్యూటీకి రోజు రోజుకి ఫాలోవర్స్ పెరిగిపోతున్నారు. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ?

ఈ హీరోయిన్ మరెవరో కాదండి.. సోనాల్ చౌహాన్. ఢిల్లీకి చెందిన ఈ ముద్దుగుమ్మ చదువు పూర్తి చేసిన తర్వాత మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. 2005లో మిస్ ఇండియా టైటిల్ గెలుచుకున్న ఈ అమ్మడు.. అదే ఏడాది మలేషియాలో జరిగిన మిస్ వరల్డ్ టైటిల్ సైతం గెలుచుకుంది. ఇక 2006లో ప్రముఖ సంగీత స్వరకర్త హిమేష్ రేషమ్మియా ఆల్బమ్ లో ఛాన్స్ కొట్టేసింది. ఈ పాట భారీ విజయాన్ని సాధించిన తర్వాత 2008లో విడుదలైన హిందీ క్రైమ్ డ్రామా చిత్రం జన్నత్‌లో కనిపించింది. ఇది ఆమెకు మొదటి సినిమా. ఈ సినిమా ఆమెకు పెద్ద హిట్. దీంతో ఆమెను 'ది జన్నత్ గర్ల్' అని పిలవడం మొదలుపెట్టారు.

సోనాల్ చౌహాన్ ఒకే ఒక్క సినిమాతో జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత సోనాల్ నటించిన 3జి, బల్దాన్ చిత్రాలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. దీంతో నెమ్మదిగా ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి.



డబుల్ ఇస్మార్ట్ బ్యూటీ కావ్య థాపర్ సోషల్ మీడియాలో తన గ్లామరస్ ఫోటోషూట్‌లతో అభిమానులను ఆకట్టుకుంటుంది. నా రాజ్యంలో అంటూ లేటెస్ట్‌గా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ పిక్స్‌లో కావ్య ట్రెండీ కాస్ట్యూమ్స్‌లో తన అందాలతో ఆకర్షిస్తోంది. నెట్టింట రచ్చ చేస్తున్న కావ్య ఫోటోలను మీరూ చూసేయండి. మోడలింగ్‌తో కెరీర్ ప్రారంభించి కావ్య థాపర్.. 'ఈ మాయ పేరేమిటో' అనే చిత్రంతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా పరిచయమైంది. ఆ తర్వాత ఆమె 'ఏక్ మినీ కథ' చిత్రంతో యువ హృదయాలను కొల్లగొట్టింది. గతేడాది 'ఈగల్', 'ఊరు పేరు భైరవకోన', 'డబుల్ ఇస్మార్ట్', 'విశ్వం' వంటి నాలుగు సినిమాలతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. కానీ ఏదీ అమ్మడికి భారీ కమర్షియల్ సక్సెస్ అందించలేకపోయింది. ఇక సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే ఈ భామ.. తన ఫోటోలతో నెటిజన్లను ఆకట్టుకుంటుంది. లేటెస్ట్‌గా కావ్య ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన గ్లామరస్ పిక్స్ నెట్టింట కాకరేపుతున్నాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 29 2025 



నోరా ఫతేహి కోలీవుడ్ ఎంట్రీపై కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. 'కాంచన 4'లో ఆమె నటించే అవకాశాలున్నాయంటూ రూమర్స్ వచ్చాయి. నోరా వాటికి తాజాగా చెక్ పెట్టింది. ఆ సినిమాలో తాను నటిస్తున్నట్టు ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. బాలీవుడ్, కోలీవుడ్‌లపై తన అభిప్రాయం వ్యక్తం చేసింది. 'కాంచన 4' గురించి మాట్లాడుతూ.. "ఈ సినిమా ఆఫర్ వచ్చిన సమయంలో.. కోలీవుడ్‌కు పరిచయం కావడానికి ఇదే సరైన ప్రాజెక్టు అని అనుకున్నా. స్క్రిప్టు బాగా నచ్చింది. పైగా 'కాంచన' ఫ్రాంచైజీకి ప్రేక్షకుల్లో గొప్ప ఆదరణ ఉంది. 'మడ్‌గావ్ ఎక్స్‌ప్రెస్' తర్వాత అలాంటి జానర్ మూవీ చేయాలనుకున్నప్పుడు 'కాంచన 4' అవకాశం దక్కింది. కొత్త భాషలో నటించడం సవాలే. కానీ, నేను సవాళ్లను ఇష్టపడతా. హిందీ, తెలుగు, మలయాళంలాగే తమిళం నేర్చుకునే ప్రయత్నం చేస్తున్నా. దాని కోసం కొన్ని గంటలు అధికంగా కష్టపడుతున్నా. భాష నేర్పించడంలో చిత్ర బృందం సాయం చేస్తోంది" అని నోరా తెలిపింది.

"ఒక్కో చిత్ర పరిశ్రమది ఒక్కో స్టైల్. తమవైన కథలను చెప్పేందుకు కోలీవుడ్ ఆసక్తి చూపిస్తుంటుంది. భారీ తరహా కథలను తెరకెక్కించేందుకు బాలీవుడ్ మొగ్గు చూపుతుంటుంది. బ్లాక్ డ్రస్‌లో నోరా అందాల ఆరబోతకు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం ఆగస్ట్ 29 2025




భారతీయ సినీ పరిశ్రమలో సక్సెస్‌ఫుల్‌గా 20 వసంతాలు పూర్తిచేసుకున్న రెజీనా కసాండ్రా

అందం, అభినయం కలగలిసిన తార రెజీనా కసాండ్రా.. శివ మనసులో శృతి చిత్రంతో హీరోయిన్‌గా పరిచయమైన ఈ భామ ఆ తరువాత రొటిన్ లవ్‌స్టోరీ, కొత్తజంట, పిల్ల నువ్వులేని జీవితం, సుబ్రమణ్యం ఫర్ సేల్ చిత్రంతో తెలుగులో అగ్ర కథానాయికల జాబితాలో చేరింది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, కన్నడ, హిందీ భాషల్లో కూడా నాయికగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ఇటీవల అజిత్‌తో కలిసి నటించిన తమిళ చిత్రం విదా మయూర్చితో పాటు బాలీవుడ్ చిత్రం జాట్‌తో మంచి గుర్తింపును తెచ్చుకున్నారు రెజీనా కసాండ్రా. ఇప్పటి వరకు అన్ని తరహా పాత్రలను పోషించిన ఈ అందాల భామ త్వరలోనే మరిన్ని ప్రాజెక్టులతో ముందుకు రానుంది. భారతీయ సినీ పరిశ్రమలో ప్రవేశించి 20 ఏళ్లు పూర్తిచేసుకున్న ఈ భామ ప్రస్తుతం తెలుగులో ఓ రెండు చిత్రాలతో పాటు తమిళంలో మూడు సినిమాలు, కన్నడ, హిందీ భాషల్లో రెండు చిత్రాలతో బిజీగా ఉంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి అద్భుతమైన ట్రైలర్ రిలీజ్ తర్వాత అంచనాలు నెక్స్ట్ లెవల్ కి చేరుకున్నాయి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్ గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. మేకర్స్ ఇప్పుడు సినిమా సెకండ్ సింగిల్ దస్సోరాను రిలీజ్ చేశారు. సాగర్ నాగవెల్లి కంపోజ్ చేసిన ఈ సాంగ్ స్టార్ట్ అవగానే ఎనర్జీ, కల్చర్, వైబ్రెన్స్‌తో ఫుల్‌గా మూడ్ బూస్ట్ చేస్తుంది. ఘాటీల జీవన శైలిని, వారి కల్చర్‌ని ట్యూన్ అద్భుతంగా క్యాచ్ చేసింది. ఈఎస్ మూర్తి రాసిన లిరిక్స్ ఘాటీల లైఫ్, వాళ్ల స్ట్రగుల్స్, పట్టుదలని రిఫ్లెక్ట్ చేశాయి. గీతా మాధురి, సాకేత్, శృతి రంజనీ పాడిన పవర్‌ఫుల్ వోకల్స్ ఈ పాటకి మరింత ఫీల్ ని యాడ్ చేశాయి. విజువల్స్‌లో అనుష్క శెట్టి, విక్రం ప్రభు, ఇంకో ఘాటీల టీమ్ గంజా సీక్రెట్‌గా ట్రాన్స్‌పోర్ట్ చేస్తూ, పోలీసుల్ని తప్పించుకుంటున్న సీన్స్ చూపించారు. ఇది సినిమా నేరేటివ్ ఎంత హై-స్టేక్స్‌లో ఉంటుందో ప్రజెంట్ చేసింది. బిగ్ స్క్రీన్ మీద ఈ సాంగ్ ఇంకా బలంగా ఇంపాక్ట్ చేయబోతుంది. టెక్నికల్‌గా కూడా సినిమా టాప్-నాచ్‌గా ఉంది. మనోజ్ రెడ్డి కటూసాని సినిమాటోగ్రఫీ, సీనియర్ ఆర్ట్ డైరెక్టర్ తోటతరణి అద్భుతమైన సెట్‌లు డిజైన్ చేశారు. సాయి మాధవ్ బుర్ర డైలాగ్స్ రాశారు. చాణక్య రెడ్డి తూర్పు, వెంకట్ ఎన్. స్వామి ఎడిటింగ్ చేశారు. యాక్షన్ సీక్వెన్స్‌లు రామ్ కృష్ణన్ మాస్టర్ కంపోజ్ చేశారు.





సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. ప్రిమియర్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. 'పరదా' ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

పరదా కథ విన్న తర్వాత మీ ఫస్ట్ రియాక్షన్ ఏమిటి?

-పరదా చాలా కొత్త కథ. ఇలాంటి కథలు తెలుగు సినిమాలోనే కాదు ఇండియన్ సినిమాలో కూడా చాలా అరుదు. ఇలాంటి ఫ్రెష్ కాన్సెప్ట్ నా దగ్గరికి ఎప్పుడు రాలేదు.

డైరెక్టర్ ప్రవీణ్ నాకు కథ చెప్పినప్పుడు పరదాలోనే నా క్యారెక్టర్ ఎక్కువగా కనిపించింది. బాడీ లాంగ్వేజ్ డైలాగ్ తో ఎలా నటించగలను అనేది ఒక ఛాలెంజ్ గా తీసుకొని ఈ సినిమాని చేయడం జరిగింది.

-ఇందులో చాలా సీన్స్  నేను సైలెంట్ గా ఉండొచ్చు. కానీ పరదా వెనుక నా క్యారెక్టర్ ఎమోషన్ ఉంటుంది. ఇప్పుడు ప్రీమియర్స్ చూసిన చాలా మంది ఆడియన్స్ నేను కేవలం కళ్ళతోనే కాదు బాడీ లాంగ్వేజ్, వాయిస్ తో కూడా యాక్ట్  చేయగలనని చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. పరదా ప్రిమియర్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.

-ఈ కథ నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇది చాలా సోల్ ఫుల్ ఫిలిం. ఒక యాక్టర్ గా ఛాలెంజింగ్ గా ఉండే రోల్ చేశాను.

ఈ సినిమా ప్రమోషన్స్ లో మీరు చాలా ఎమోషనల్ గా మాట్లాడారు.. కారణం?

-ఈ కథకి నేను చాలా కనెక్ట్ అయ్యాను. ఒక అమ్మాయి మాత్రమే దాన్ని అర్థం చేసుకోగలదు. చాలా హానెస్ట్ గా తీసిన సినిమా ఇది. కచ్చితంగా మీరు క్యారెక్టర్స్ తో రిలేట్ అవుతారు.

-సినిమా అంటే ఒక సెలబ్రేషన్. అలాంటి సినిమాలు తో పాటు ఇలా ఒక్కసారి మనల్ని మనం ఆలోచింపజేసుకునే సినిమాలు కూడా రావాలి. మేము ఒక మంచి ప్రయత్నం చేసాము. నిజాయితీగా ఒక కథ చెప్పాము. ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తారనే నమ్మకం ఉంది.

ఈ సినిమాలో మీరు చాలా ఎమోషనల్‌గా కనెక్ట్ అయిన సీన్?

-రాజేంద్ర ప్రసాద్ గారితో ఒక సీన్ ఉంటుంది. ఆ సీన్ కి నేను చాలా కనెక్ట్ అయ్యాను. ఇప్పటికి కూడా ఆ సమస్యకి నా దగ్గర ఆన్సర్ లేదు. ఆడియన్స్ చూసినప్పుడు అక్కడ చెప్పిన పక్షి కథ ఖచ్చితంగా మనల్ని ఆలోచనల్లోకి నెట్టేస్తుంది. ఆ సినిమా కథ మొత్తం ఆ సీన్ లోనే ఉంది.

- పరదా ఒక బోల్డ్ అటెంప్ట్. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఒక్క సెకండ్ ఆలోచించగలిగిన అది సక్సెస్ గా భావిస్తాను.

సంగీత, దర్శన గారి తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

ఇందులో ఒక హోటల్ సీన్ ఉంటుంది, ఆ సీన్ లో మేమందరం గొడవ పడతాము, అలా మొదలైన మా కెమిస్ట్రీ చాలా అద్భుతంగా సాగింది. దర్శన సంగీత తో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పిరియన్స్.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 29 2025








నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



నోరా ఫతేహి